విశాలాంధ్ర అనకాపల్లి
పేజి నెం. 7
శనివారం, 6, డిసెంబర్ 2025

డ్రోన్ పర్యవేక్షణ దాడులు.. గంజాయి మార్గాలపై నిఘా బిగింపు

విశాలాంధ్ర-రోలుగుంట: రోలుగుంట మండలంలో గంజాయి రవాణా ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించేందుకు కొత్తకోట సీఐ కోటేశ్వరరావు, ఎస్సై రామక ృష్?రావు నేత ృత్వంలో పోలీసు బ ృందం శుక్రవారం పెదపేట, ఎంకె పట్నం ప్రాంతాల్లో డ్రోన్ సహాయంతో పర్యవేక్షణ చేపట్టింది. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు కొనసాగిన ఈ పర్యవేక్షణ అనంతరం, పెదపేట, ఎంకె పట్నం పాత పాఠశాల పరిసరాలు, ఏకాంత ప్రదేశాల్లో దాడులు నిర్వహించారు. అయితే గంజాయి వినియోగదారులు లేదా అనుమానితుల కదలికలు ఎక్కడా గుర్తించలేదని పోలీసులు తెలిపారు. గ్రామ పెద్దలు, స్థానికులతో సమావేశమైన అధికారులు, ప్రాంతంలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగినా లేదా గంజాయి వినియోగం, విక్రయం సంబంధిత సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. పెదపేటలోని నిర్జన పాఠశాలలో వెలుగు సదుపాయాలు, కాంపౌండ్ గేట్ ఏర్పాటు చేయాలని సర్పంచ్‌ను కోరారు. సీఐ మాట్లాడుతూ.. అటువంటి వ్యక్తుల సంచారాన్ని అరికట్టేందుకు పగలు, రాత్రి బీట్ పర్యవేక్షణను పెంచినట్లు, అనుమానితుల కదలికలు, గంజాయి విక్రేతలపై సమాచారం సేకరించేందుకు ఇనార్మెంట్లను నియమించినట్లు వెల్లడించారు.

సొంత నిధులతో

పది విద్యార్ధులందరికీ ఉచితంగా సైకిళ్ళ పంపిణీ

- రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత



విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుకునే విద్యార్థులం దరికీ తన సొంత నిధులతో సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేస్తానని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ దూర ప్రాంతాల్లో ఉన్న కళాశాలలకు వెళ్లలేక విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని తెలి పారు. వారి చదువు కొనసాగించేందుకు దూర ప్రాంతంలో ఉన్న కళాశాలలకు వెళ్లేందుకు సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చదువులో వచ్చే మార్కుల కన్న, విలువలు ముఖ్య మన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్స్ పండగ వాతావరణంలో జరిగాయని తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొ న్నారు. మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్స్ కోసం ప్రత్యేకంగా కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. తల్లిదండ్రులు చదివిన ప్రభుత్వ పాఠశాలల్లోనే వారి పిల్లలు చదవడం ఎంతో అద ృష్టంగా భావించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడటంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. శనివారం నో బ్యాగ్ డే ను ఉపాధ్యాయులు తప్పక అమలు చేయాలని సూచించారు. విద్యార్థులు శనివారం పాఠశాలల్లో ఉల్లాసంగా గడపాలని తెలిపారు. మంచి వాతావరణంలోనే విద్య ఫలదీకరణం అవుతుందని, ప్రతి వ్యక్తికి చదువు, సంస్కారం అవసరమని అన్నారు. ఆడ - మగ పిల్లలను

తల్లిదండ్రులు సమానంగా పెంచాలని, మగపిల్లల నడవడికపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. చెడు అలవాట్లు, జల్సాలకు బానిసైతే భవిష్యత్ నాశనం అవుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులకు తెలియకుండా పిల్లలు చేస్తున్న చేయకూడని పనులపై ద ృష్టి పెట్టాలని తెలిపారు. నక్కపల్లి ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో హాకీ క్రీడాకారులు రాణిస్తున్నారని ప్రశంసించారు. తాను కూడా ఒక టీచర్ అని, తనకు ఆదర్శం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. పాయకరావుపేట మెయిన్ రోడ్‌ను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో అనేక కంపెనీలు రానున్నాయని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల సాంస్క ృతిక ప్రదర్శనలు, న ృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు, ఎంపీపీ ఇసరపు పార్వతి, జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెద్దం బుజ్జి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు, తోట నగేష్, పిఎస్ఈఎస్ అధ్యక్షులు దేవవరపు రాజుబాబు, చిక్కాల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీ విశ్వనాథ్ మజ్జూరి నారాయణరావు, పల్లా విలియం కేరి, మల్లపురెడ్డి రమాకుమారి, దేవవరపు ఆనంద్ కుమార్, ఆచంట దొర, కువల కుమార్, పలు శాఖల అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎండిన మర్రి వృక్షాన్ని తొలగించాలి

ఆర్ & బి అధికారులకు స్థానికులు అభ్యర్థన



విశాలాంధ్ర-కె కోటపాడు: దశాబ్దాల చరిత్ర ఉన్న ఒక భారీ మర్రిచెట్టు ఎండిపోయి ఎప్పుడు కూలుతుందో అని ప్రయాణికులు భయభ్రాంతులకు గుర వుతున్నారు. మండలంలోని గుల్లేపల్లి బస్టాప్ వద్ద భారీ మర్రిచెట్టు ఇటీవల కాలంలో పూర్తిగా నిర్జీవంగా (ఎండిపోయి) కూలేందుకు సిద్ధంగా ఉంది. ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న ఈ భారీ వ ృక్షము ఎంతోమందికి నీడను ఇస్తూ ఉండేది. ఆ గ్రామ ప్రజలు చోడవరము అనకాపల్లి కే కోటపాడు ఇతర గ్రామాలకు ప్రయాణం చేయాలంటే ఆ చెట్టు కింద నిరీక్షిస్తుండేవారు . కూలి పనులకు వెళ్లే వారు , పంట పొలాలకు వెళ్లే వారు ఆ చెట్టు నీడనే కొంతసేపు సేదతీరుతుండేవారు. ఆ చెట్టు కింద ఎక్కువగా నీడ ఉండటంతో కొందరు కాయగూరలు పండ్లు మొదలగు చిరు వ్యాపారాలు సాగించేవారు . ఈ చెట్టు ఎప్పటి నుంచి ఉందో ఈ తరం వారికి ఎవరికీ తెలియదని గ్రామస్తులు చెబుతున్నారు. అంతటి చరిత్ర ఉన్న ఈ మర్రిచెట్టు ఎండిపోయి పడిపోవుటకు సిద్ధంగా ఉండడంతో ఆ గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రయాణం కోసం వచ్చిన కొంతమంది తెలియక మునుపటి లాగే ఆ చెట్టు కింద నిలబడుచున్నారు. ఎప్పుడు ఏ కొమ్మ కింద పడతుందోనని ఆందోళన చెందుతున్నారు . కావున ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ఆ ఎండిపోయిన చెట్టును తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే బండారు.



విశాలాంధ్ర - కే కోటపాడు బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. ఈ మండలం గొల్లలపాలెం కేజీబీవీ పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు ఆశయాలతో విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని , విద్యతోపాటు మిగిలిన రంగాల్లో రాణించాలన్నారు . ప్రభుత్వం ప్రతి పాఠశాలలోనూ వ ృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెట్టిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ , బుక్స్ , సైన్స్ ఎగ్జిబిషన్ లను తిలకించారు . అలాగే మండలంలో ఉన్న ప్రాథమిక హై స్కూల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కూడా తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఆశా దేవి ఎంపీడీవో సాంబశివరావు తహసిల్దార్ భుజంగరావు ఎంఈఓ కే సత్యనారాయణ డివిడి ప్రసాద్ కేజీబీవీ ప్రిన్సిపాల్ చిన్నమ్మలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి సుధాకర్ హై స్కూల్ హెచ్ఎం పద్మావతి కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేష్ దోకలి నరసింహ మూర్తి కన్నూరు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేరెంట్స్ సహకారంతోనే పాఠశాలలు అభివృద్ధి



విశాలాంధ్ర-కోటవురట్ల: తల్లి దండ్రులు ఉపాధ్యాయుల సమన్వయంతో పాఠశాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కైలాసపట్నం శివారు రాజగోపాల పురం ఎంపీపీ స్కూల్ లో జరిగిన ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి వారి విద్యాభివ ృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామస్తుల సహకారంతో పాఠశాలను అభివ ృద్ధి బాటలో నడిపించాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణ, దేశభక్తి, వినయ విధేయతలు కలిగి ఉండాలన్నారు. మామిడి తోరణాలు అరటి దుబ్బులు, పూల అలంకరణతో పాఠశాలను సుందరంగా తయారు చేయడంతో పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం గావించారు. మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో కైలాసపట్నం గ్రామం పంచాయితీ కార్యదర్శి విజయలక్ష్మి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వై.అప్పారావు, కో ఆప్షన్ సభ్యులు పి.నర్సింగరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు భీముని మాణిక్యా లరావు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టాలి



విశాలాంధ్ర-అనకాపల్లి : మండలంలో ప్రస్తుతం ఉన్న గ్రామ పంచాయతీలకు అదనంగా నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయాలని కోరుతూ మండల అభివ ృద్ధి శాఖ కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ సూది కొండ మాణిక్యాలరావు, ఫోరమ్ ఫర్ సోషల్ రైట్స్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కొల్లి చిన్న అప్పారావు, దళిత బహుజన ఆదరణ సేవా సమితి జిల్లా కార్యదర్శి కొల్లి సత్యారావు, బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి మండల అధ్యక్షులు వనమాల నాగభూషణం తదితరులు ఎంపీడీవోను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మండలంలో దశాబ్దాల క్రితం ఏర్పడిన గ్రామపంచాయతీలోనే నేటికీ కొనసాగిస్తూ ఉండడం వలన నూతనంగా గ్రామపంచాయతీలు ఏర్పాటు కాకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో శివారు ప్రాంతాలు అభివ ృద్ధి చెందడం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఆయా ప్రభుత్వాలు హయాంలో ఇచ్చిన కాలనీలు వంటి ప్రాంతాలు చేరికతో ఆయా గ్రామాలు విస్తీర?ంలో గతంలో కంటే ప్రస్తుతం ఎక్కువ జనాభాను కలిగి ఉన్నాయని అందుచేత ఆయా గ్రామీణ ప్రాంతాలలో అఖిలపక్ష నేతలు గ్రామ పెద్దలతో సమావేశాలు ఏర్పాటు చేసి అవకాశం ఉన్నచోట అర్హత ఉన్న ప్రాంతాలను గుర్తించి నూతన గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఘనంగా మెగా పిటిఎం



విశాలాంధ్ర-మాకవరపాలెం : మండలంలోని పలు పాఠశాలల్లో మెగా పిటిఎం 3.0 కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ వెంకటరమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్యాభ్యాసం అందడంతో ఏటా ఉత్తీర?త శాతం పెరుగుతుందన్నారు. జి.కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా పుస్తక ప్రదర్శన, ఆటల పరికరాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఉపాధ్యాయులు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకుల మళ్ల జయబాబు, జనసేన నాయకులు శేషు పలువురు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువు పట్ల ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత వహించాలి

ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్



విశాలాంధ్ర-మునగపాక: విద్యార్థుల చదువు పట్ల ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత వహించాలని ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ అన్నారు.మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బొడ్డేడ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల విద్యార్థుల నడవడికను గమనించాల న్నారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారో తల్లిదండ్రులు ఉపాధ్యా యులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపి గ్రామానికి,పాఠశాలకు,తల్లితండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు,బీజేపీ నేత బద్దెమ్ సూర్యనారాయణ,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,హైస్కూల్ చైర్మన్ ఆడారి సూర్యచంద్ర రామారావు,ఆడారి లక్ష్మణరావు,పీహెచ్సి వైద్యధికారిణి విమలగిరి, విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షపై అవగాహన



విశాలాంధ్ర-రావికమతం: మండలంలో చినపాచిల గ్రామంలో శుక్రవారం వ్యవసాయ శాఖ సహయ సంచాలకులు శ్రీమతి జాన్సీ అధ్యర్యంలో భూసార పరీక్ష అవశ్యకత పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.స్థానిక రైతు సేవా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ ప్రతిరైతు రెండు వేక మూడు సంఎురాలకు ఒకసారీ తప్పని సరిగా మట్టి నమూనా పరిక్షలు, చేయించుకోవాలన్నారు.తద్వారా వారి నేల యొక్క భూభౌతిక స్థితి వారి నేల పోషక విలువలు తెలుస్తాయన్నారు. ఏఏ పోషకాలు ఆయా పంటలకు ఎంత అవసరమో కచ్చితంగా తెలుస్తాయని తద్వారా పెట్టుబడి ఖర్చు లు ఎరువులు వాడకం తగ్గి మంచి దిగుబడి సాదించవచ్చని పేర్కొన్నారు. రసాయన ఎరువులు వాడకం తగ్గించు కోవడం తో పాటు పొటాషియం, బాక్టీరి యా మరియు పాసాేరస్ సాల్యూబు లైజింగ్ బాక్టరియా ఏ దశలో ఎంత మోతాదులో వాడాలో ఆమె విపులంగా వివరించారు. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి రమేష్ బాబు,వ్యవసాయ అసిస్టెంట్ శ్రీనివాస రావు పలువురు రైతులు పాల్గొ న్నారు..

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

కౌన్సిలర్ చింతకాయల పద్మావతి

విశాలాంధ్ర -నర్సీపట్నం రూరల్: యుక్తవయస్సు రాకముందే బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడ చట్ట విరుద్ధమని కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పేర్కొన్నారు. ఓల్ పురం పాఠశాల , తుర్కబడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిలర్ చింతకాయల పద్మావతి హాజరయ్యారు. కౌన్సిలర్ చింతకాయల పద్మావతి మాట్లాడుతూ బాల్యవివాహాల చట్టంపై విద్యార్థినులకు అవగాహన కలిగి ఉండాలని, స్త్రీ విద్యతోనే సమాజాభివ ృద్ధి సాధ్యమని , బాలికల రక్షణను మన అందరి బాధ్యతగా భావించాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, బాలికల సంరక్షణ హక్కులపై అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ రమణి, సూపర్వైజర్ రామలక్ష్మి, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం



విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని పలు పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ సమావేశాలకు తల్లిదండ్రులను సమావేశానికి ఆహ్వానించి పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలను కలిసి భోజనాలు చేయడం జరిగింది. కొరుప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ వెంకటలక్ష్మి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ,ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

నర్సీపట్నం ఎన్టీఆర్ ఆసుపత్రిలో 'అమృత' మహిళా క్యాంటీన్ ప్రారంభం

ఆసుపత్రిలో రూ. 3.5 కోట్లతో వెయిటింగ్ హాల్ నూతన భవనం

త్వరలో 12 ఓపీ కౌంటర్లు, సోలార్ విద్యుత్ ఏర్పాటు



విశాలాంధ్ర-నర్సీపట్నం : నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'అమ ృత మహిళా క్యాంటీన్'ను ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. కేఎల్ పురం గ్రామానికి చెందిన ఓం సాయి ద్వాక్రా గ్రూపు సభ్యురాలు పైల రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఈ క్యాంటీన్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రభుత్వం భోజన సదుపాయం కల్పిస్తోందని, అయితే వారి వెంట వచ్చే సహాయకులు (అటెండర్లు) భోజనం, టీ కోసం బయట ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. వారి ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకుని, వారికి తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతోనే సుమారు రూ. 7.5 లక్షల వ్యయంతో ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్త్రీ నిధి, డీఆర్డీఏ సహకారంతో మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటు, ఆసుపత్రి అవసరాలు తీరుస్తున్నామన్నారు. జీసీసీ ఉత్పత్తులు అరకు కాఫీ: మహిళా క్యాంటీన్ల ఆదాయం పెంచడానికి, గిరిజన రైతులను ఆదుకోవడానికి జీసీసీ ఉత్పత్తులైన తేనె, పసుపు, సబ్బులు వంటివి ఇక్కడ విక్రయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో, ఆర్టీసీ కాంప్లెక్స్ వంటి రద్దీ ప్రదేశాల్లో అరకు కాఫీ కౌంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న డాక్టర్స్ క్వార్టర్స్ స్థలంలో రూ. 3.5 కోట్లతో 30 పడకల బర్త్ వెయిటింగ్ హాల్స్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని, ఇందులో రోగులకు, సహాయకులకు, డాక్టర్లకు వేర్వేరుగా అంతస్తులు ఉంటాయని తెలిపారు.విద్యుత్ ఆదా కోసం కలెక్టర్ సీఎస్ఆర్ నిధుల కింద రూ. 67 లక్షలు మంజూరు చేశారని, దీనితో ఆసుపత్రి నూతన భవనంపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రస్తుతం ఉన్న 6 ఓపీ కౌంటర్ల వద్ద రద్దీ ఎక్కువగా ఉంటోందని, రోగుల సౌకర్యార్థం పార్కింగ్ ప్రదేశంలో మరో 6 కౌంటర్లు పెంచి, మొత్తం 12 కౌంటర్ల ద్వారా సేవలు అందిస్తామని స్పీకర్ తెలిపారు. ?ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రమణమ్మ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుధా శారద, మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, కౌన్సిలర్ మధు, జనసేన ఇంచార్జ్ సూర్య చంద్ర, వెలుగు ఏపీఎం రమణకుమారి వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

రైతు బజార్ ఏర్పాటుకై

ఏడవ రోజుకు చేరిన ఆమాద్మీ దీక్షలు

విశాలాంధ్ర-అనకాపల్లి: రైతు బజార్ ఏర్పాటు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రారంభించిన రిలే నిరాహార దీక్ష ఏడవ రోజుకు చేరుకుంది. నెహ్రూ చౌక్ సెంటర్లో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరం నిరంతరం కొనసాగుతుంది. రైతులు మన అందరి ఆకలి తీర్చేందుకు ఎండనక వాననక ఎన్నో కష్టాలు పడుతూ మనందరి కోసం ఆకు కూరలు కూరగాయలు పండిస్తూ మన అనకాపల్లి తీసుకువచ్చి మనందరి కడుపు నింపుతున్నారు. 20 ఏళ్లుగా అనకాపల్లిలో ఎమ్మెల్యేగా గెలిచిన ప్రతి ఒక్క ఎమ్మెల్యేని రైతుబజారు ఏర్పాటు చేయమని ఎన్నిసార్లు అడిగినా ఎమ్మెల్యేలు పట్టించుకోలేదు. ఇప్పుడు ఉన్న కూటమి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఐదు కోట్లు మంజూరు చేయాలని మంజూరైన ఐదు కోట్లలో రెండు కోట్లు రైతు బజార్ కు మూడు కోట్లు కోల్డ్ స్టోరేజ్ కు నిర్మాణం చేపడతామని కోరుతుంది. ప్రభుత్వం తో చేయాలి మాట్లాడి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేయాలి. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ కోరుతుంది. ఏడవ రోజు రిలే లేరా దీక్ష శిబిరంలో అనకాపల్లి నియోజకవర్గ ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇంచార్జ్ కొణతాల హరినాథ్ బాబు ను అభినందిస్తూ మాజీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ బొడ్డేడ అప్పారావు శిబిరానికి వచ్చి తన మద్దతుని తెలియజేశారు. ఈ దీక్ష ద్వారా రైతులకు మేలు జరగాలని ఆశిస్తున్నాను అన్నారు. పరవాడ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఆర్. ఆర్. నాయుడు దీక్ష శిబిరానికి వచ్చి సంఘీభావని తెలియజేసి రైతులకు మేలు జరగాలని రైతులు మనందరం కాపాడాలని రైతు మనందరినీ కాపాడతాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్త అట్ల పోయి నారాయణరావు ఎం. విజయ శంకర్, న్యాయవాది గోర్లు వెంకటేశ్వరరావు, బుచ్చి పేట మండలానికి చెందిన కైపురం రైతు ఎన్ అప్పారావు సంఘీభావాన్ని తెలియజేశారు. ,....

నాలుగు కేజీ ల గంజాయి స్వాధీనం...

ఒకరు అరెస్ట్...

విశాలాంధ్ర-రావికమతం : గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి నాలుగు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు రావికమతం ఎస్సై రఘువర్మ తెలిపారు. శుక్రవారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా రావికమతం శివార్లులో ఒక వ్యక్తి బ్యాగు తో ఆటో కోసం వేచి వుండ టంతో అనుమానం వచ్చి పరిశీలించగా బ్యాగులో గంజాయి వుందన్నారు.స్టేషన్ కి తీసుకువచ్చి విచారించగా తమిళనా దు రాష్ట్రం లోని తెనే జిల్లా పిరమాల పట్టు గ్రామానికి చెందిన రాధ (53) ఒరిస్సా లో కొనుగోలు చేసి తమిళనాడు తరలిస్తున్నట్టు ఎస్ ఐ రఘు వర్మ తెలిపారు.దీనిపై కేసు నమోదు చేసి నిందుతున్ని రిమాండ్ కి తరలించామని ఎస్సై తెలిపారు...

గోవాడ సహకార చక్కెర కర్మాగారంలో కార్మికులు, కర్షకుల బకాయిలు చెల్లించి, క్రషింగ్ తక్షణమే ప్రారంభించాలి

- అఖిలపక్ష నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం

- ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి



విశాలాంధ్ర-చోడవరం : రాష్ట్రంలోని సహకార రంగంలో అన్ని విధాల అగ్రగామిగా నడుస్తూ సుమారు 65 సంవత్సరాలకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగి లక్షలాది రైతు కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తున్న గోవాడ సుగర్స్ లో కార్మికులు, కర్షకులు బకాయిలు తక్షణమే చెల్లించి,... ఈ ఏడాది క్రషింగ్ ప్రారంభం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. అఖిలపక్ష నేతలతో శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు కార్మిక కర్షక నేత రెడ్డిపల్లి మాట్లాడుతూ ప్రజలందరకు తీపిని పంచే చెరకు రైతాంగానికి, కార్మికులకు విధి విపత్కర పరిస్థితుల్లో తన బ్రతికే చేదెక్కిందని కార్మిక కర్షక కుటుంబాలు ఆవేదన చెందుతున్నాయని అన్నారు. గత్యంతరం లేని స్థితిలో గానుగ క్రషర్లే దిక్కయ్యాయిని, ఆశ వదలని చెరకు రైతు నేటికీ గోవాడ సుగర్స్ వైపు బిక్కుబిక్కుమంటూ ఎదురుచూపులు చూస్తూనే ఉన్నాడన్నారు. రాజ్యానికి రైతే వెన్నుముక అంటూ..., అధికారం రాకముందు ఒక మాట, అధికారం వచ్చాక వేరొక మాటలతో... అందలమెక్కిన కూటమి నాయకులు చెరకు రైతు, కార్మికుల కుటుంబాలను నిలువునా మోసం చేశారని తెలిపారు. గోవాడ సుగర్స్ ను ఆదుకుంటామని, పూర్వ వైభవం తీసుకొస్తామని ... నమ్మబలికిన కూటమి నాయకులు రైతాంగాన్ని మోసం చేసారని తెలియజేశారు. గోవాడ సుగర్స్ ను శిధిల స్థితికి, వెంటిలేటరు పై చేర్చిన ఘనత అధికార తెలుగుదేశం నాయకులదే అని అన్నారు. చోడవరం, మాడుగుల నియోజక వర్గాల్లో లక్ష మందికి పైగా కర్షకులు, కార్మికులు చెరుకు పండిస్తూ, గోవాడ సుగర్స్ పైన ఆధారపడి జీవిస్తు న్నారని, క్రషింగ్ మూతపడడంతో లక్షలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. ప్రతి 15 రోజులకు పేమెంట్లు ఇస్తామన్న టిడిపి ఎమ్మెల్యేలు రైతాంగాన్ని, కార్మికులను నమ్మిస్తూ..... నేటికీ బకాయిలు చెల్లించకుండా నిలువునా మోసం చేస్తున్నారని అన్నారు. 2023-24 సీజన్లో చెరుకు సప్లై చేసిన రైతులకు చెల్లించవలసిన టన్నుకు రూ.150 కూడా ఇవ్వలేదని, 2024-25 సీజన్లో లక్ష 7 వేల టన్నులు చెరుకు క్రషింగ్ జరపగా, దానిలో జనవరి 21 నుండి ఫిబ్రవరి 4 వరకు మాత్రమే మొదట పేమెంటుగా టన్నుకు రూ. 3 వేలు చొప్పున చెల్లించారని తెలిపారు. ఆ తర్వాత ఏప్రిల్ 10 వరకు ఫ్యాక్టరీ క్రషింగ్ జరిపిన రైతులకు నేటికీ పేమెంట్లు ఇవ్వలేదని తెలిపారు. కార్మికులకు, హర్షకులకు సుమారు 35 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లించి క్రషింగ్ జరపాలని రెడ్డిపల్లి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏడువాక సత్యారావు, సి.డి.సి మాజీ చైర్మన్ దొండా రాంబాబు, శిరిగిరి శెట్టి వెంకయ్య దొర (దొర పిల్ల), శానాపతి సత్యారావు, సిపిఎం, ప్రజా సంఘాలు, కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ



విశాలాంధ్ర-చీడికాడ: మండలంలోని అప్పలరాజుపురం గ్రామంలో వ్యవసాయాధికారిణి ఎ.కృష్ణవేణి ఆధ్వర్యంలో రైతులకు భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వినియోగంపై శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరానికి మించిన ఎరువులను వాడడం వలన రైతులకు పెట్టుబడి ఖర్చులతో పాటు పర్యావరణం కలుషితం అవుతున్నని రైతులంతా భూసార పరీక్షల ఆధారిత ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించరు రైతు ఒకసారి మట్టి పరీక్ష చేయించుకున్న తర్వాత వచ్చిన ఫలితాలను మూడు సంవత్సరంల వరకు పాటించవచ్చునని అన్నారు. అవసరానికి మించిన ఎరువులను వినియోగించడం వలన నేల సహజత్వం కోల్పోవడమే కాకుండా రైతులకు పెట్టుబడి ఖర్చులు అధికమవుతున్నందున అధికారుల సూచనలు మేరకు ఎరువులను వినియోగించాలన్నారు వేసవిలో పచ్చి రొట్ట పంటలను వేయడం వలన జీవన ఎరువులు అయిన అజో స్పైరిల్లం పిఎస్బి కె ఆర్ బి వంటి వాటిని వాడడం వలన రసాయన ఎరువుల వినియోగంలో 20 నుంచి 25 శాతం తగ్గించుకోవచ్చని తెలిపారు. భూమిలో ఉన్న సూక్ష్మ పోషకాల లభ్యతను తెలుసుకొని వాటి సవరణను చేసుకోవడం వలన కూడా పంటలు దిగుబడిని సాధించవచ్చని అన్నారు ప్రతి రైతు తప్పనిసరిగా వారి పొలాల్లో భూ సార పరీక్షలు చేయించుకొని వాటి ఫలితాల ఆధారంగా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కురచా జయమ్మ, సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు జిల్లా వనరుల కేంద్రం ఏవో మాధురి శరణ్ పాల్గొన్నారు

ఆస్తులు, అంతస్తుల కంటే చదువే ముఖ్యం

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం జెడ్పీ హైస్కూల్‌లో ఘనంగా 'మెగా పిటిఎం 3.0'

విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ స్టాల్స్ పరిశీలన

విశాలాంధ్ర-నర్సీపట్నం : తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం రోజుకు కనీసం 10 నిమిషాల సమయాన్ని కేటాయించి, వారి చదువుపై శ్రద్ధ వహించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. నర్సీపట్నం ఐదు రోడ్ల జంక్షన్ వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన "తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం - మెగా పిటిఎం 3.0" కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. ఆస్తులు, అంతస్తుల కంటే చదువు చాలా ముఖ్యమని, చదువు లేకపోతే సమాజంలో రాణించడం కష్టమని అన్నారు. తాను ఎమ్మెల్యే అయిన కొత్తలో ఎన్టీఆర్ గారు "ఏం కావాలో కోరుకో" అని అడిగితే, తన కోసం ఏమీ అడగకుండా నర్సీపట్నానికి డిగ్రీ కాలేజీ కావాలని కోరానని గుర్తు చేసుకున్నారు. నాడు విద్యాసంస్థలు తక్కువగా ఉండేవని, కానీ నేడు నర్సీపట్నంలోనే ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ, నర్సింగ్ వంటి అన్ని రకాల విద్యాసంస్థలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు ప్రతిరోజూ పిల్లలతో మాట్లాడి, ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని ఉపాధ్యాయులతో చర్చించాలని సూచించారు. మన ప్రాంతానికి చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి కష్టపడి చదివి, నేడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి బీజేపీ స్థాయికి ఎదిగారని, ఆడిముత్యాలాంటి పిల్లలు పల్లెటూర్లలోనే ఉంటారని, వారిని సానపెడితే వజ్రాలుగా మారుతారని స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. ?అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ స్టాల్స్ ను గౌరవ స్పీకర్ గారు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించి, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను, ప్రతిభను ఆయన ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ సూర్యచంద్ర, 24వ వార్డు కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు, తాసిల్దార్ రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో నిందితుడికి జైలు శిక్ష

విశాలాంధ్ర-నర్సీపట్నం రూరల్ : గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడు రిజేష్ కు 3 సంవత్సరాలు 9 నెలల కఠిన కారాగార శిక్షతోపాటు ఐదు వేల రూపాయలు జరిమానం విధించినట్లు విశాఖపట్నం 1వ అదనపు జిల్లా %ు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం. వెంకటనారాయణ తీర్పు వెల్లడించారు. నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 మార్చి 24 ఉదయం 10 గంటలకు, నర్సీపట్నం రూరల్ ఎస్సై ఎస్.రమేష్ కు అందిన పక్కా సమాచారం మేరకు గురందపాలెం , దరనగరం వద్ద వాహన తనిఖీలు చేపట్టగా నర్సీపట్నం వైపు నుండి వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా రిజేష్ 29 సంవత్సరాలు చెరువిలపుతం వీడు, కొజెల్ గ్రామం, పరవూర్ (పోర్ట్), కొల్లం జిల్లా, కేరళ రాష్ట్రం చెందిన నిందితుడిని అదుపులోకి తీసుకొని పరిశీలించగా బ్యాగులో అక్రమంగా తరలిస్తున్న 4 కేజీల గంజాయి లభించడంతో అతన్ని మధ్యవర్తుల సమక్షంలో అరెస్ట్ చేశారు. దర్యాప్తులో నిందితుడు చింతపల్లి ఏజెన్సీ ప్రాంతం నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయించే ఉద్దేశంతో రవాణా చేస్తున్నట్లు దర్యాప్తు చేసి, న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.ఎస్.ఎస్.వి.ప్రసాద్ రావు బలమైన వాదనలు వినిపించగా, సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు పై శిక్షలను ఖరారు చేసింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఈ తీర్పును అనకాపల్లి పోలీసు కృషికి నిదర్శనంగా అభివర్ణించారు. కేసు దర్యాప్తు చేసిన ఎస్సై ఎం.రామారావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, నర్సీపట్నం రూరల్ పోలీస్ సిబ్బంది, కోర్టు మానిటరింగ్ సెల్‌కు ఆయన అభినందనలు తెలిపారు.

టీడీపీ నాయకుడిని హోం మంత్రి అనిత పరామర్శ

విశాలాంధ్ర-పాయకరావుపేట : పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు భజంత్రీల శివను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు. షుగర్ తీవ్రంగా పెరగడంతో శివ ఆరోగ్యం దెబ్బతినగా, వైద్యులు ఆయనకు కాలులో కొంత భాగం తొలగించి శస్త్రచికిత్స చేశారు. శివ ఇంటికి వెళ్లి కలిసి ధైర్యం చెప్పి, ఆపదలో పార్టీ అండగా ఉంటుందని మంత్రి అనిత భరోసా నిచ్చారు. ఏ పరిస్థితుల్లోనూ అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

పలు పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్-టీచర్స్ ఆత్మీయ సమావేశం.

విశాలాంధ్ర-సబ్బవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశంలో భాగంగా మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలలో మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశాలు పండుగ వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా అసకపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఎంఈఓ-2 ఎం జె రవీంద్రబాబు ఆధ్వర్యంలో, కేజీబీవీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ మృదుల ఆధ్వర్యంలో, సబ్బవరం గవర్నమెంట్ పాఠశాలలో ఎంపీపీ భోకం సూర్య కుమారి,ప్రధానోపా ధ్యాయులు ఆధ్వర్యంలో, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సిహెచ్. కేశవరావు ఆధ్వర్యంలో, గోటివాడ ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి.వి. ఆనంద్ ఆధ్వర్యంలో, బాటజంగాలపాలెం ఎంపీపీ పాఠశాలలో ప్రధానో పాధ్యాయుడు ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. అలాగే మల్లునాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ (గ్రోవర్స్) ఫెడరేషన్ చైర్మన్, పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడిక, అలవాట్లు తో పాటు ఒక లక్ష్యం పెట్టుకుని చదువులో రాణించాలని కోరారు. తల్లిదండ్రులకు ఇష్టమైన కోర్సుల్లో కాకుండా విద్యార్థులకు దేనిలో ప్రావీణ్యం ఉందో గుర్తించి దానిలో వారిని ప్రోత్సహిం చాలని సూచించారు. విద్యా శాఖ మంత్రి లోకేష్ విద్యావ్యవస్థలో మెరుగైన నడిపాయాలు కల్పనకు కృషి చేస్తున్నారని తెలియజేశారు. అనంతరం స్కూల్ తరగతి గదులను, ఆవరణలో నడుపాయాలను పరిశీలించి విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం పిఎసిఎస్ చైర్మన్ గండి దేవుడు బాబు , రాష్ట్ర వైఎస్ఆర్ కార్యదర్శి గండి రవికుమార్, యువ నాయకులు వంశీకృష్ణ, గ్రామ సర్పంచ్ బోను దేముడమ్మ-గంగునాయుడు , ఎంపీటీసీ సభ్యులు గొర్లె కనకరాజు, అంగిలి నానాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. దాతల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ పాఠశాలకు అందించాలని కోరారు. .పాఠశాల ఉపాధ్యాయులు దాత మణి రాజు ని అభినందించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

బాల్య వివాహరహిత ఆంధ్రప్రదేశ్ సహకారానికి-100 రోజుల ప్రణాళిక"..

విశాలాంధ్ర-రావికమతం: రావికమతం ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలో రావి కమతం సెక్టార్ లో గరి?కం కస్తూరిబా గాంధీ పాఠశాల, రావికమతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాల్యవివాహాలు నివారణ అనే అంశం పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు వారు ఈ సందర్భంగా తహసీల్దార్ అంబే ద్కర్ మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగా లలో ముందు ఉండేలా ప్రోత్సహించడం కు తయారు చేసిన 100 రోజుల ప్రణాళికకు అందరూ సహకరించాలని కోరారు. ని డి పీ వో మంగతాయారు మాట్లాడుతూ ఆడపిల్లలకు విద్య యొక్క ఆవశ్యకత, అలాగే 14 ఏళ్ళ లోపు ఆడ పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య, 14 ఏళ్ళ లోపు బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం పై అవగాహన కల్పించారు. అంతే కాకుండా బాల్యవివాహాలను అరికట్టేందుకు, సమ పరిధిలో ఎక్కడ జరిగినా తెలిపేందుకు కావలసిన హెల్ప్ లైన్ నెంబర్ నెంబర్ గురించి వివరించా రు. అలాగే అందరితో బాల్యవివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ సహకారానికి కావాల్సి న ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ ఎం పీ డి ఓ శ్రీనివాసరావు ఎంపీటీసీలు, సర్పంచులు, సెక్టార్ సూపర్వైజర్ ఎమ్ రాజారత్నశ్రీ, షేక్ దాలింబీబి,అంగన్వాడి కార్యకర్త, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

మోడ్సల్ స్కూల్ లో పేరెంట్స్ డే

విశాలాంధ్ర-చీడికాడ : మండలంలోని మంచాల ఏపీ మోడల్ స్కూల్ లో మెగాపేరెంట్స్ డే ఉత్సవం ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ప్రజా ప్రతినిధులు పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ నారాయణమూర్తి వైస్ చైర్మన్ దేవుడునాయుడులు విచ్చేశారు కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులతో విద్యార్థుల యొక్క ప్రగతి నివేదిక హోలిస్టిక్ కార్డుల పై చర్చ విలువల విద్య బాలిక స్వీయ ఆత్మరక్షణ పై విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ చేయించారు అనంతరం పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు పలు జిల్లా రాష్ట్ర స్థాయిపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందిచేసామని వెంకటలక్ష్మి అన్నారు.

రావులమ్మపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ వితరణ

విశాలాంధ్ర-సబ్బవరం: మండలం లోని రావులమ్మపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో భాగంగా ఎం. జగన్నాథం, బిఆర్ నాయుడు సహాయ సహకారాలతో 20వేల రూపాయల విలువగల మైక్ సెట్ ను గ్రామ సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, ఎంపీటీసీ చొక్కాకుల గోవింద మీదుగా చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో పాటు ఒక లక్ష్యం పెట్టుకుని చదువులో రాణించాలని కోరారు. అనంతరం విరాళంగా అందజేసిన దాతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరుకుకుమారి ,వైస్ సర్పంచ్ అప్పారావు ,పాఠశాల కమిటీ చైర్మన్ కృష్ణ,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కృష్ణదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ప్యూరిఫై కు జనసేన నాయకులు అప్పన దొరబాబు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గొలుగొండ: గొలుగొండ మండలం పాత కృష్ణదేవి పేట ప్రభుత్వ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశా నికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన ఎన్ ఎస్ జి దొరబాబు, అద్దేపల్లి గణేష్ శుక్రవారం హాజరయ్యారు. పాఠశాలలో మౌలిక వసతుల కొరత ఉందని దీనిలో భాగంగా స్కూల్లో వాటర్ ప్యూరిఫైయర్ పని చేయట్లేదని వైయస్ సర్పంచ్ అయిన సహదేవుడు, స్కూల్ హెచ్ఎం దొరబాబు దృష్టికి తీసుకొచ్చారు. దీనికి అతను తక్షణం స్పందించి 20 వేల రూపాయలు నగదు గ్రామ పెద్దల సమక్షంలో స్కూల్ హెచ్ఎంకి అందజేశారు . దీంతో టెలివిజన్ రిపేరు కూడా చేయించవలసి చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. స్కూల్ పిల్లలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేయడం జరిగింది. వీళ్ళని వచ్చినటువంటి ముఖ్య అతిథులు అందరూ అభినందించడం జరిగింది.

సబ్బవరంలో...

విశాలాంధ్ర-సబ్బవరం :మండలంలోని మొగలిపురం మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం పండగ వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థుల చేత తల్లిదండ్రుల పట్ల గౌరవం, బాధ్యతలపై ప్రతిజ్ఞ చేయించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో వారి పిల్లల విద్యా అభివృద్ధి, మెరుగుదల, భవిష్యత్ లక్ష్యాలపై చర్చించారు. అలాగే బాల్య వివాహ నిర్మూలన పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తమరాన బంగారు నాయుడు, తమరాన సత్యనారాయణ, ఎ. నానాజీ, మేడపాటి రాము, శ్రీను, గ్రామ సచివాలయ సెక్రటరీ రజనీ, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

టి. అర్జాపురం గ్రామంలో....

విశాలాంధ్ర-రావికమతం: మండలంలో టి. అర్జాపురం గ్రామంలో గల మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో శు క్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజా న కొండ నాయుడు, గ్రామ సర్పంచ్ మడగల అర్జున (ఫల్గుణ) మేడి వాడ పి ఏ సి ఎస్ చైర్మన్ గూటాల చిన్న, స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ ఇల్లపు శివ, వైస్ చైర్మన్ ముసాడ జమ్మి నాయుడు ఉపాధ్యాయులు రోఫాలి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.. బోధనలో అవలంబిస్తున్న పరిణామాలు గురించి ప్రసంగం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధి కి విరాళాలు సేకరణ...

విశాలాంధ్ర-రావికమతం: విద్యార్థుల విద్యాభి వృద్ధి కొరకు ఆకాడ మిక్ రంగంలో పురోగతి సాధించడానికి ఒక వాలంటీర్ ను ఏర్పాటు చేసిన కనీసం కు తమ వంతు సాయంగా చెరో రూ 5 వేల నగదు అందిస్తున్నట్టు గ్రామ సర్పంచ్ మడగల అర్జున (ఫల్గుణ) కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన కొండ నాయుడు ప్రకటించారు. మిగతా గ్రామ పెద్దలు తమకు తోచిన సాయం అందించేందుకు ముందుకు రావాలని కోరారు. పాఠశాల హెచ్ ఎం పైల అప్పలనాయుడు మాట్లాడుతూ పాఠశాల ఏర్పాటు చేసి 100 ఏళ్ళు కావస్తున్న శుభ సందర్భంగా త్వరలో మంచి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

తిమ్మరాజుపేట హైస్కూల్లో లైబ్రరీ భవనం ప్రారంభం

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ సదస్సులో మాజీ ఎంపీపీ,జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా లైబ్రరీ భవనాన్ని ఆమె ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమిశెట్టి మంగలక్ష్మి క ృష్ణారావు,ఎంపీటీసీ శరగడం అప్పలనరసమ్మ,మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, గ్రామ ఉపసర్పంచ్ కాండ్రేగుల జగన్,బిజెపి జిల్లా నాయకులు మళ్ల రామకృష్ణారావు,వార్డు సభ్యులు శరగడం ఈశ్వరమ్మ,శరగడం పుష్ప లక్ష్మి,కాండ్రేగుల జగన్మోహనరావు,పాఠశాల కమిటీ చైర్మన్లు కర్రి కృష్ణ, పెంటకోట అప్పారావు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పారావు, ఉపాధ్యాయులు, విద్యాలయం సిబ్బంది,పిల్లల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శు క్రవారం మెగా 3.0 టీచర్ పేరెంట్ సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ శిరీషా రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పంచాయితీ సర్పంచ్ డి. ప్రసాద్ రావు, కోఆపరేటివ్ డైరెక్టర్ పల్లా తాతారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి. ప్రసాద్ మాట్లాడుతూ విద్యకు కేటాయిస్తున్న ప్రభుత్వ పథకాలను వివరిస్తూ తల్లితండ్రులు తమ పిల్లలను విద్య పట్ల శ్రద్ధ కనపరిచి ఇంటి వద్ద చదువు పట్ల ఎక్కువ సమయం కేటాయించాలని వివరించారు. పల్ల తాతారావు మాట్లాడుతూ కళాశాలలో 590 మంది విద్యార్థులు చదువుతున్నారని వారిలో కొంతమంది విద్యార్థులు మాత్రమే ధైర్యంగా తమ ఉపన్యాసాన్ని ఇవ్వగలిగారు అని అదే సూర్తితో మిగిలిన విద్యార్థులు కూడా పాల్గొని ఉంటే బాగుండునని, విద్య వల్ల విద్యార్థుల నైపుణ్యము మరియు శ్రద్ధ వహించి చదివే పబ్లిక్ పరీక్షలందు మంచి మార్కులతో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం వచ్చిన తల్లితండ్రులకు విద్యార్థులచే పాదపూజ చేయడం జరిగింది. తల్లిదండ్రులతో టీచర్ సమావేశము జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కళాశాల విద్యా

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే ....

ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు

విశాలాంధ్ర-కోటవురట్ల: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు తెలియజేశారు. మెగా పేరెంట్స్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట వేశారని తెలిపారు. తల్లిదండ్రులు ఇంటిదగ్గర క్రమశిక్షణ నేర్పాలని, సెల్ ఫోన్లు ఇవ్వరాదని అన్నారు. అలాగే పిల్లలకు చిన్నతనం నుండే గురువులను, పెద్దలను గౌరవించడం నేర్పాలని తల్లిదండ్రులను కోరారు. మెగా పేరెంట్స్ డే ను మండలం లోని అన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ లు తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసమ్మ మండల విద్యాశాఖ అధికారులు పొందురంగారావు, సింహాచలం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ గుమ్మల సత్తిబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, కోటవురట్ల పి.ఏ.సి.ఎస్ అధ్యక్షుడు గూనూరు మూలునాయుడు, మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ (పెదబాబు), తదితరులు పాల్గొన్నారు.

అరట్లకోటలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-పాయకరావుపేట : శ్రీ ప్రకాష్ అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా మండలంలోని అరట్లకోట గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడపబడుతున్న కిరణ్మయి కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు ఎస్.సోమేష్ పాల్గొని గ్రామ ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 200 మంది శుక్ల పరీక్షలు చేయించుకోగా, అందులో 28 మందికి కేటరాక్ట్ ఆపరేషన్లు నిర్వహించేందుకు గుర్తించారు. వీరికి ఈ నెల 9న తేదీన విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ లో ఆపరేషన్లు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులుగుర్తి అప్పలనర్స, కట్టా శ్రీను, వేముల వెంకటేశ్వరరావు, ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కరరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పాఠశాలకు 2 మైకులను వితరణ

విశాలాంధ్ర-యస్. రాయవరం :మండలంలో పెదగుమ్ములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి చింతలపాటి మణిరాజు తన ఆర్థిక సహాయం తో 4 వేలు విలువ చేసే రెండు మైకులను అందజేశారు .ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుధా మాధురి మాట్లాడుతూ... మిమ్మల్ని మీరు కనుగొనడానికి ఉత్తమ మైన మార్గం ఇతరులకు సేవ చేయడం అనే గాంధీజీ మాటల్ని గుర్తు చేశారు. సహాయం వలన ఉత్తమ సమాజ నిర్మాణం, వ్యక్తిగత అభివృద్ధి ,సామూహిక ప్రయోజనం చేకూరుతుందని సహాయం వల్ల ఆదర్శవంతమైన సమాజం నిర్మించవచ్చని పాఠశాల పూర్వ విద్యార్థులు,

క్రీడాకారులకు స్పోర్ట్స్ టీ షర్టు పంపిణీ కి ఎస్సై సంసిద్ధత

విశాలాంధ్ర-గొలుగొండ: కృతజ్ఞతలు తెలియజేసిన పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లగుడు రాజులు నాయుడు కృష్ణదేవి పేట పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడలు నిమిత్తం టీ షర్ట్ ఇచ్చేందుకు అంగీకరించిన నూతన ఎస్సై రిషికేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు అని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లగుడు రాజులు నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ కమిటీ సమావేశంలో క ృష్ణ? దేవీ పేట ప్రభుత్వ జెడ్పీ పాఠశాలలో చదువుతున్న క్రీడాకారులకు ఉచితంగా స్పోర్ట్స్ టీ షర్టు అంద చేసేందుకు ఎస్సై రిషికేశ్వరరావు అంగీకరించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఎస్సైగా విధుల్లోకి చేరి నాలుగు రోజులు కాకముందే ప్రభుత్వ పాఠశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్లు రాజులునాయుడు అన్నారు.

మానవత్వం చాటుకున్న కౌన్సిలర్ చింతకాయల రాజేష్

- ప్రమాద బాధితులను చూసి చలించిపోయి..

ఆసుపత్రికి తరలింపు

- సకాలంలో స్పందించి ప్రాణదాతగా నిలిచిన వైనం

విశాలాంధ్ర-నర్సీపట్నం: ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే నిజమైన నాయకత్వం ఉంటుందని కౌన్సిలర్ చింతకాయల రాజేష్ గారు మరోసారి నిరూపించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను చూసి ఏమాత్రం ఆలస్యం చేయకుండా, మానవత్వంతో స్పందించి వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడారు. ?వివరాల్లోకి వెళితే.. నాతవరం మండలం, ములగపూడి గ్రామానికి చెందిన మార్రి నాగమణి మరియు సాయిబాబు ద్విచక్ర వాహనంపై కృష్ణదేవి పేట (కేడీపేట) రోడ్డు మీదుగా నర్సీపట్నం వస్తుండగా శివపురం వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మార్గమధ్యంలో ఎటువంటి పార్కింగ్ లైట్లు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిలిపి ఉంచిన ఒక భారీ ట్రాలీని వీరి బైక్ వెనుక వైపు నుండి ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న సాయికి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న కౌన్సిలర్ చింతకాయల రాజేష్ గారు ప్రమాదాన్ని గమనించారు. రక్తపు మడుగులో పడి ఉన్న బాధితులను చూసి వెంటనే తన వాహనాన్ని ఆపి, తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. క్షణం కూడా ఆలోచించకుండా, ఒక ఆటోను ఏర్పాటు చేసి బాధితులను నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులు ఆసుపత్రికి చేరేవరకు దగ్గరుండి పర్యవేక్షించడమే కాకుండా, వారికి మెరుగైన వైద్యం అందేలా వైద్యులతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే రాజేష్ గారు చూపిన సమయస్ఫూర్తి, మానవతా దృక్పథం పట్ల స్థానికులు మరియు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో దేవుడిలా వచ్చి మమ్మల్ని ఆదుకున్నారని ప్రశంసించారు.

ఏడవ రోజు శాకంబరీ దేవి అలంకరణలో 200 ల కేజీల కూరగాయలతో అమ్మవారి అలంకరణ

విశాలాంధ్ర-అనకాపల్లి: శ్రీ శివ పంచాయతన సహిత శత చండీ యాగ మహోత్సవం లో 7 రోజు శుక్రవారం చండి మాత శాకంబరీ దేవిగా అలంకరించుకున్నారు. భక్తులు ఇచ్చిన కూరగాయలతో అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి శాకంబరీదేవి గా పూజలు చేపట్టారు. సుమారు 40 కేజీలు దొండకాయలు 40 కేజీల బెండకాయలు 20 కేజీలు బంగాళాదుంపలు రెండు కేట్ల కాలీఫ్లవర్ 4గశ్ల ఆరకొకాయలు సుమారు 20 కేజీలు క్యారెట్ 50 కేజీలు వంకాయలు మొదలగు వాటితో అమ్మవారిని అలంకరింప చేశారు. అమ్మవారిని చూడటానికి భక్తులు తండోపతండాలుగా విచ్చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీరామాచార్యులు, చక్రవర్తి, మారుతి, కన్నబాబు, శ్రీరామ్, చరణ్, భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ కోటిసంతకాలు సేకరణ

విశాలాంధ్ర-సబ్బవరం :మండలంలోని మొగలిపురం గ్రామంలో మాజీ సీఎం వై యస్ జగన్మోహనరెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటిసంతకాలు సేకరణ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గండి రవికుమార్ పాల్గొని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ తీరును ఖండించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్న చంద్రబాబు ఆ సొమ్ముని జేబులను మాత్రం ప్రభుత్వం తరఫున ఇస్తారట. పెద్దరికం ప్రైవేట్ వాళ్ళది.. ఖర్చులేమో ప్రజలు భరించాలి.. అందులో పేదలకు ఏమైనా ఉచితంగా సేవలు చేస్తారా ? లేదు కదా.. ప్రజల సొమ్ముతో కార్పొరేట్లకు లాభాలు పండిస్తే నారా చంద్రబాబు నాయుడు పాలసీగా మారిందని అన్ని పేద ప్రజలకు తెలియజేస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూటమి ప్రభుత్వ ప్రైవేటీకరణ వెనుకకు తీసుకోకపోతే పోరాటం చేస్తుందనిఅని సెలవిస్తూ ప్రజలు సంతకాలు సేకరించారు .అయనతో పాటుగా ఉప సర్పంచ్ పల్లి వాసు , సబ్బవరం మండలం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యద్ద నాయుడు , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి డి బాబు , అంగిరి సూరినారాయణ , గరి సతీష్ , బత్తిన వెంకట్ , దొమ్మిస ఈశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

సమస్యలు పరిష్కారానికి నోచకోని సమావేశాలు



విశాలాంధ్ర-అచ్యుతాపురం: మండలంలో గ్రామాలలో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయి . నేడు జరగనున్న మండల సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరుగుతుందని ప్రజలు ఆశిస్తున్నారు . ఒక గ్రామానికి సర్పంచ్ , వార్డ్ మెంబర్ లు , ఎంపీటీసీ , కార్యదర్శి, వీఆర్వో, సచివాలయ సిబ్బంది ఉన్న గ్రామాలలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయి . గ్రామాలలో పారిశుద్ధ్య లోపం, మురికి నీటితో నిండిన గుంటలు, గుంతలు పడిన రహదారులు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉండడంతో రోడ్లు పైకి వస్తున్న మురుగునీరు, రోడ్లు పైన పేరుకుపోతున్న చెత్త వంటి సమస్యలు ఉన్నా వాటిని పట్టించుకోవడంలో విధులు నిర్వహిస్తున్నారు . గ్రామాలలో డ్రైనేజీ కాలువలు లేక ప్రధాన రహదారి గుండా మురికి నీరు ప్రవహిస్తున్నదని , గుంతల పడిన రహదారులతో ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామ ప్రజలు ఆవేద వ్యక్తం చేస్తున్నారు.

యలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలి

విశాలాంధ్ర-అమ్మతాపురం : యలమంచిలి నియోజకవర్గాన్ని నక్కపల్లి కాకుండా అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని మాజీ ప్రభుత్వ విప్ , యలమంచిలి నియోజకవర్గ వైఎస్ఆర్ సమన్వయకర్త కరణం ధర్మ శ్రీ అన్నారు . శుక్రవారం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి నిరసన చేపట్టి యలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని తాహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ధర్మ శ్రీ మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గంలో గల మండలాలను నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో విలీనం చేయాలన్న ఆలోచనను విరమించుకోవాలన్నారు . వైసిపి అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో విలీనం చేస్తే ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడతారన్నారు . జీవో నెం. 1491 రద్దు చేసి యలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో గల వైసిపి సర్పంచులు , ఎంపీటీసీలు , నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

విద్యుత్ షాక్ కు గురైన పంచాయితీ హెల్పర్

విశాలాంధ్ర-కోటవురట్ల : మండలంలోని గొలిపల్లం పంచాయితీ హెల్పర్ గా పనిచేస్తున్న ముత్యాల సాయి శుక్రవారం విద్యుత్ షాక్ కు గురై తీవ్ర గాయాల పాలయ్యాడు. దీని పై స్థానికులు తెలిపిన కథనం మేరకు గొలిపల్లం పంచాయితీలో విద్యుత్ హెల్పర్ గా పనిచేస్తున్న సాయి శుక్రవారం లైట్లు బిగిస్తుండగా, విద్యుత్ షాక్ తో శరీరం కాలి పోయింది. తక్షణమే స్థానికులు సహకారంతో అతడిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం విశాఖ తీసుకెళ్లినట్లు తెలియజేశారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియవలసి ఉంది.